ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 02-10.2025 సమయం : 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ తయారీ పథకం కింద, 1లక్షా 15 వేల కోట్ల రూపాయల పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్ , ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.
2. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా హాదరాబాద్ లంగర్ హౌస్ బాపూఘాట్ వద్ద తెలంగాణా రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.
3. దేశవ్యాప్తంగా ఈరోజు విజయదశమి పర్వదినాన్ని జరుపుకుంటున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో అమ్మవారి ఆలయాలలో విశేష పూజలు నిర్వహిస్తున్నారు.
4. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్టు జనగామ జిల్లా అధికారులు తెలిపారు.

------------------------------

అశ్విన్ వైష్ణవ్.....

ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ తయారీ పథకం –ECMS కింద కేంద్ర ప్రభుత్వానికి 1లక్షా 15 వేల 351 కోట్ల రూపాయల పెట్టుబడి విలువగల దరఖాస్తులు వచ్చాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్ , ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈరోజు న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, ఈ పథకం కింద దరఖాస్తు తేదీ నిన్నటితో ముగిసిందని అన్నారు. పెద్ద సంఖ్యలో ఈ పథకం కింద పెట్టుబడి దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు.

**NSD**

--------------------------------

**గాంధీ నివాళి**

ఈ రోజు గాంధీ జయంతి సందర్బంగా రాష్ట్ర గవర్నర్ జిష్ను దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని లంగర్ హౌస్ బాపు ఘాట్ వద్ద ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. శాసన మండలి అధ్యక్షుడు గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వివిధ పార్టీల నాయకులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు సహా పలువురు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్బంగా  సర్వమత ప్రార్థనలు నిర్వహించారు.

మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. నల్లగొండ రామగిరి లో మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గాంధీజీ ఆశయాలు కొనసాగిస్తూ, "ప్రతి ఒక్కరూ నిజాయితీ, క్రమశిక్షణతో ముందుకు సాగితేనే సమాజం సుభిక్షంగా ఉంటుందని" వారు పిలుపునిచ్చారు.....

మహాత్మా గాంధీ జయంతి  సందర్బంగా హుస్నాబాద్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పుష్పాంజలి ఘటించారు. అనంతరం మాజీ ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రిల ఆకాంక్షలు నెరవేర్చాలని, స్వాతంత్ర ఫలాలు అందరికీ అందాలని, పిలుపునిచ్చారు. గ్రామాలు ఈ దేశ ప్రగతికి పట్టుకొమ్మలుగా ఉండాలన్న గాంధీజీ అడుగు జాడల్లో మనమంతా ముందుకు కదలాలన్నారు.

ఆసిఫాబాద్ లో,  గాంధీ చౌక్ వద్ద జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి, వన్ నేషన్ వన్ ఎలక్షన్ చైర్మన్ నాగేశ్వరరావు లు వేరువేరుగా గాంధీ

విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కాగజ్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ వలసపాలన నుండి దేశానికి స్వాతంత్రం సాధించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని, ఆయన చూపిన శాంతి, అహింస మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలని అన్నారు.

రాజన్నసిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో గాంధీజీ చిత్రపటానికిఅదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మహేష్ బి గీతే గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా, రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఘనంగా ఆయనకు నివాళులర్పించారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ పట్టణాలతో పాటు మండలాల్లో లాల్ బహుదూర్ శాస్త్రి జయంతినిర్వహించారు. లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

హన్మకొండ, వరంగల్ జిల్లాలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. హన్మకొండలోని పబ్లిక్ గార్డెన్లో గాంధీజీ విగ్రహం వద్ద హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో కలెక్టరేట్ లో నిర్వహించిన గాంధీ జయంతి కార్యక్రమంలో గాంధీజీ చిత్రపటానికి ,కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ లో గల గాంధీజీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా అధికారులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

**PTC'S**

-------------------------------

రాజన్నసిరిసిల్ల సౌండ్ బైట్....

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం తిప్పాపూర్ కు చెందిన లబ్ధిదారు సురువు శ్రీనివాస్ చెప్పారు. ఆకాశవాణితో మాట్లాడుతూ..

**(సౌండ్ బైట్ : లబ్ధిదారు సురువు శ్రీనివాస్)**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

--------------------------

**జనగామ అభివృద్ధి:**

జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 50కోట్లరూపాయలు మంజూరు చేసినట్టు జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. ఘనపూర్ మున్సిపాలిటీ కార్యాలయ భవనం, టౌన్ హాల్, ఇంటిగ్రెటెడ్ మార్కెట్, సెంట్రల్ లైట్,సిసి రోడ్లు, డ్రైన్లు, వైకుంఠ దామం, జంక్షన్ అభివృద్ధి పనులు,రోడ్డు వెడల్పు వంటి పనులకు ఈ నిధులు మంజూరు అయ్యాయన్నారు.

**పీటీసీ - జనగామ**

----------------------------

**విజయదశమి జిల్లాలు....**

దేశవ్యాప్తంగా ఈ రోజు విజయదశమి పర్వదినాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక అని, సత్యం, న్యాయ మార్గంలో నడిచేందుకు ప్రజలను ప్రేరేపిస్తుందని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. విజయ దశమిని పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, అధర్మం పై ధర్మం సాధించిన విజయానికి ఈ పండుగ ప్రతీక అని నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ధైర్యం, జ్ఞానం, భక్తి ప్రజలను ముందుకు నడిపించాలని ప్రధానమంత్రి ఆకాక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

రాజన్న సిరిసిల్ల జిల్లావేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు  విజయదశమి సందర్భంగా అమ్మవారు, శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. దసరా సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు తమ స్వార్థన్ని వీడి సమాజ శ్రేయస్సుకోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా కేంద్రం చైతన్య పురి కాలనీ లోని శ్రీ మహా శక్తి ఆలయం లో కేంద్ర మంత్రి బండి సంజయ్ శమీ పూజ నిర్వహించారు.

**బండి సంజయ్ కుమార్............. బైట్**

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సతీసమేతంగా జమ్మి చెట్టుకు శమీ పూజ చేశారు. హుస్నాబాద్ ముఖ్య నేతలు, పార్టీ కార్యకర్తలు  ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దసరా పండుగను పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా చెన్నూరు  ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో ఆయుధ పూజలో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ

**( వివేక్ వెంకటస్వామి బైట్ )**

నల్లగొండ  జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి.. ఉదయం 4గంటల నుంచే దేవాలయాలలో భక్తులు బారులు తీరి అమ్మవారిని వేడుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకించి ఆయుధ పూజ, వాహన పూజలు నిర్వహించారు. నల్లగొండ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. దేవి నవరాత్రులలో భాగంగా నెలకొల్పిన దేవి మంటపాలలో భక్తులు పెద్ద ఎత్తున, పూజలు, నిర్వహించి అన్నప్రసాదాలు పంపిణీ చేసారు.  సాయంత్రం శమీపూజ నిర్వహణకోసం ఏర్పాట్లు చేశారు.

వరంగల్ జిల్లావ్యాప్తంగా విజయదశమి వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. చారిత్రక భద్రకాళి దేవాలయంలో  లో ఈరోజు విజయదశమి సందర్భంగా భక్తజనం పెద్దఎత్తున

అమ్మవారిని దర్శించుకుంటున్నారు. విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వరంగల్  జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

**PTC'S**

----------------------

వరంగల్ వెల్నెస్ సెంటర్ :

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం వరంగల్ జిల్లాకు మంజూరైన CGEHS వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు కోసం పలు ప్రభుత్వ కార్యాలయాలను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లు పరిశీలించారు.

**పిటిసి, వరంగల్**

------------------------